క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



లింగంపర్తిలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న వరుపుల సుబ్బారావు

ఏలేశ్వరం: ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు బుధవారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఇంటి వద్ద పార్టీలో చేరిన వీరికి వరుపుల కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. సీఎం జగన్ పాలనకు అకర్షితులై ఇతర పార్టీల నాయకులు వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలోకి చేరిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మన్యాల కుశరాజు, నాగాల ఏసుబాబు, కుండల సురేష్, సానబోయిన త్రిమూర్తులు, ప్రక్కుర్తి వీరబాబు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నల్లకొండమ్మతల్లి జాతర



నల్లకొండమ్మతల్లి

శంఖవరం: మండలంలోని జి.కొత్తపల్లిలో బుధవారం నల్లకొండమ్మతల్లి జాతర వైభవంగా జరిగింది. అమావాస్యను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఈగల విజయదుర్గ అధ్వర్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి జాతరను కన్నులపండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తప్పెటగుళ్ల, గరగల సంబరం, బాణసంచా కాల్పులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా చండీ, ప్రత్యంగిర హోమాలు



రత్నగిరిపై కనకదుర్గ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: చైత్ర అమావాస్యను పురస్కరించుకుని బుధవారం రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి, తొలి పాంచా వద్ద కొలువైన కనకదుర్గమ్మ వారికి ప్రత్యంగిర, చండీ హోమాలు నిర్వహించారు. పండితులు ఉదయం 9 గంటలకు వన దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రత్యంగిర హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ముగిసిన చైత్రమాసోత్సవాలు

రత్నగిరి తొలిపాంచా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారికి గత పది రోజులుగా నిర్వహిస్తున్న చైత్ర మాస పూజలు బుధవారం నిర్వహించిన చండీహోమంతో ముగిశాయి. సత్యదేవుని ఆలయ ప్రధానార్చకుడు ఇంద్రగంటి నర్సింహమూర్తి, దేవస్థానం వైదిక కమిటీ సభ్యుడు చామర్తి కన్నబాబు, వ్రత పురోహితులు పాలంకి పట్టాభి, కనకదుర్గ ఆలయ అర్చకుడు కంచిభట్ల సాయిరామ్ తదితరులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

దరఖాస్తుల స్వీకరణ

తుని: పాయకరావుపేట ప్రభుత్వ ఐటీఐలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ తెలిపారు. వచ్చే నెల 10వ తేదీ లోగా అభ్యర్థులు తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. విద్యార్థులు ఎస్ఎస్‌సీ, టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, కలర్ ఫొటోలు ఈ–మెయిల్ ఐడీ, ఆధార్ లింక్ కలిగిన ఫోన్ నంబర్‌తో ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

కిర్లంపూడి: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జగ్గంపేట ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ఆర్ఆర్ కృష్ణన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఐదోరోజు 86 మంది ఓటింగ్

ప్రత్తిపాడు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఐదోరోజు బుధవారం 86 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉద్యోగులు ఓటు వేశారు. ఏలేశ్వరం మండలంలోని 26 మంది, ప్రత్తిపాడు మండలంలోని 30 మంది, రౌతులపూడి మండలంలోని ఐదుగురు, శంఖవరం మండలంలోని 14 మంది, మరో 11 మంది ఎస్సెన్షియల్ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ సీహెచ్ విద్యాపతి తెలిపారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి



ప్రత్తిపాడులో రోడ్డు షో నిర్వహిస్తున్న సుబ్బారావు



రోడ్డు షోలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం

ఏలేశ్వరం: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే సీఎం జగన్‌కే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మరింత మేలు జరగాలంటే వైఎస్సార్ సీపీకి మళ్లీ అధికారం ఇవ్వాలన్నారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు ఎన్ని కుట్రలు చేసినా ఫలితం ఉండదన్నారు. సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేశే కిషోర్, సామంతుల సూర్యకుమార్, తొండారపు రాంబాబు, పైల విజయ్‌కుమార్, వాగు బలరామ్, శిడగం వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

ప్రత్తిపాడు: కులమతాలు, పార్టీలకు కతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో బుధవారం ఆయన భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలన్నారు. చంద్రబాబు చెప్పే అబద్ధాలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రత్తిపాడు జాతీయ రహదారిపై అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి తదితరులు వరుపుల సుబ్బారావుకు ఘన స్వాగతం పలికారు. వరుపుల ఓపెన్ టాప్ వాహనంపై నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మెయిన్‌రోడ్డు, మునసబు గారి రామాలయం, జక్కా వారి రామాలయం, గోకవరపు వీధి, మార్కెట్ తదితర ప్రాంతాల మీదుగా రోడ్డు షో కొనసాగింది. ఈ రోడ్డు షోలో కొమ్ము డ్యాన్స్, కోయ డ్యాన్స్, గజ్జెల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు బెహరా దొరబాబు, గుడాల వెంకటరత్నం, ఏడిద రెడ్డినాయుడు, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం
- గోకవరంలో ముస్లింలతో ఆత్మీయ సమావేశం



ఆత్మీయ సమావేశంలో ముస్లిం పెద్దలతో తోట నరసింహం

గోకవరం: ముస్లింల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. స్థానిక గోపికృష్ణ ఫంక్షన్ హాలులో బుధవారం నూర్ బాషా ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది. ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్ తొలగిస్తామని ప్రకటనలు చేస్తోందన్నారు. అటువంటి పార్టీతో కలిసి టీడీపీ, జనసేన కూటమిగా వస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు కొనసాగుతాయన్నారు. 2004వ సంవత్సరం నుంచి ఇప్పటివరకూ జగ్గంపేట నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించలేకపోయిందన్నారు. మండలంలో హిందూ, ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి ఉండటం శుభపరిణామన్నారు. ఇదే ఆత్మీయతను కొనసాగించి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, సుంకర వీరబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, చింతలపూడి రమేష్‌బాబు, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు తుమ్మల చిన్నబ్బు, షేక్ మదీనా సాహెబ్, షేక్ చంటిసాహెబ్, ఎస్ఎస్ ఆలీషా, అక్షింతల రాజా, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట



వల్లూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న దాడిశెట్టి లక్ష్మీచైతన్య, చైర్‌పర్సన్ సుధారాణి

- మంత్రి దాడిశెట్టి రాజా సతీమణి లక్ష్మీచైతన్య
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



గొల్లముసలయ్యపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత

తుని రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో మహిళలకు అన్ని రంగాల్లోనూ పెద్దపీట వేశారని రోడ్లు, భవనాలశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా సతీమణి లక్ష్మీచైతన్య అన్నారు. మండలంలోని వల్లూరు, ఎ.అగ్రహారం, సీతయ్యపేట గ్రామాల్లో బుధవారం తుని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి, సర్పంచ్ కుర్ర విజయలక్ష్మితో కలసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్, మంత్రి రాజా మహిళల పక్షపాతి అన్నారు. మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. అటువంటి నాయకులను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ కుర్ర సీతారామస్వామి, మాజీ సర్పంచ్ గాది వరహాలబాబు, ఎంపీటీసీ సభ్యుడు తాతారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌ను గెలిపించాలి

తొండంగి: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించాలని జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత అన్నారు. మండలంలోని దానవాయిపేట, వాడముసలయ్యపేట, గొల్ల ముసలయ్యపేట తదితర గ్రామాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యానుగుర్తుకు ఓటు వేసి తుని ఎమ్మెల్యేగా దాడిశెట్టి రాజాను, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు.

జగన్ పాలనలో పేదలకు మేలు

- కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం



ముద్రగడను కలిసిన తోట నరసింహం, వర్తక సంఘాల నాయకులు

కిర్లంపూడి: పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేదలకు పథకాలు మరింత గొప్పగా అందుతాయని కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం, జగ్గంపేట, పిఠాపురం, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు చెందిన వర్తక, నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి వచ్చి ఆయనను, యువ నాయకుడు ముద్రగడ గిరిబాబును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ నాలుగు రోజులు కష్టపడి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తే మరో 30 ఏళ్ల పాటు జగన్ పాలనలో సంతోషంగా జీవించవచ్చన్నారు. పేదల సంక్షేమం, యువత బంగారు భవిష్యత్, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌ను గెలిపించుకోల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, జగ్గంపేట, పిఠాపురం, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలుగా తోట నరసింహం, వంగా గీత, వరుపుల సుబ్బారావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తోట నరసింహం మాట్లాడుతూ సీనియర్ రాజకీయ నాయకుడు ముద్రగడ పద్మనాభం కృషితో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఆయన, యువనాయకుడు గిరిబాబు తమ విజయానికి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

హోరెత్తిన ప్రచారం

- గోకవరంలో వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం రోడ్డు షో
- ప్రజల వద్ద నుంచి విశేష స్పందన

గోకవరం: మండల కేంద్రమైన గోకవరం వైఎస్సార్ సీపీ నినాదాలతో హోరెత్తింది. ప్రధాన రహదారి మొత్తం వైఎస్సార్ సీపీ జెండాలతో నిండిపోయింది. ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం బుధవారం సాయంత్రం పార్టీ శ్రేణులతో కలిసి భారీ రోడ్డు షో నిర్వహించారు. తీన్‌మార్, డప్పులు, బాణాసంచా కాల్పుల నడుమ రోడ్డు షో ఉత్సాహంగా సాగింది. జై జగన్, జై నరసింహం, జై సునీల్ నినాదాలతో ఈ ప్రాంతం మార్మోగింది. రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తోట నరసింహంపై పూలవర్షం కురిపించడంతో పాటు మహిళలు హారతులు పట్టారు. కిలో మీటరు మేర ప్రధాన రహదారి మొత్తం వైఎస్సార్ సీపీ అభిమానులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమన్నారు. ఇటికాయలపల్లి, గోపాలపురం, గాదెలపాలెం, తంటికొండ, గోకవరం, కొత్తపల్లి, కామరాజుపేట గ్రామాల మీదుగా ఉల్లాసంగా, ఉత్సాహంగా రోడ్డు షో సాగింది. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకుడు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ముత్యాల శ్రీనివాస్, సమ్మెటి నాని, చింతలపూడి రమేష్‌బాబు, తుమ్మల చిన్నబ్బు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు షోలో తోట నరసింహానికి హారతి ఇస్తున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



లింగంపర్తిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి

ఏలేశ్వరం: మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని లింగంపర్తిలో బుధవారం వరుపుల వెంకటలక్ష్మి, ఆమె కోడలు ఊర్మిళాదేవి వేర్వేరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, జగనన్న చేదోడు, చేయూత వంటి పథకాలతో మహిళలకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వరుపుల రాజబాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి డీఎస్పీ భానోదయ

గోకవరం: ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి డీఎస్పీ జి.భానోదయ సూచించారు. గోకవరం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్సై కె.నాగరాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. మండలంలోని పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఎక్కడైనా ఓటర్లను ప్రభావితం చేసిన సంఘటనలు ప్రజల దృష్టికి వస్తే తమకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ నేత ముద్రగడ పద్మనాభం తనయుడు గిరిబాబు
- చిల్లంగిలో ఎన్నికల ప్రచారం



చిల్లంగిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న గిరిబాబు, పార్టీ శ్రేణులు

కిర్లంపూడి: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం తనయుడు గిరిబాబు కోరారు. మండల పరిధి చిల్లంగిలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో సీఎం జగన్ ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మేనిఫెస్టోను చెత్త బుట్టలో వేసి ప్రజలను మోసం చేసిన చంద్రబాబును నమ్మి మోసపోవద్దన్నారు. ఈ 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ముగిసిన సమ్మర్ క్యాంపు



సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

తుని: స్థానిక శ్రీప్రకాష్‌లో 15 రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు బుధవారంతో ముగిసిందని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ముగింపు వేడుకల్లో జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి (రిటైర్డు) ఎస్.సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. యోగా, టేబుల్ టెన్నిస్, సంగీతం, డ్యాన్స్, బాస్కెట్ బాల్, ఖోఖో, వాలీబాల్ తదితర అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ తలసేమియా దినోత్సవం



తునిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

తుని: ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 80 మంది రక్తదానం చేసినట్టు ఆసుపత్రి సీఈవో వికాస్‌కుమార్ తెలిపారు. తుని పరిసర ప్రాంతాలకు చెందిన తలసేమియా రోగులకు ఉచితంగా రక్తం ఎక్కిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో గైనకాలజిస్టు రుత్తల పుష్ప రమావాణి, మేనేజరు రాజు, రెడ్‌క్రాస్ తుని శాఖ అధ్యక్షుడు డాక్టర్ నేరేళ్ల సత్యనారాయణ, పీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ల గణపతిరావు, దొరబాబు పాల్గొన్నారు.